# జనరల్ స్టడీస్

## ఇండియన్ పాలిటీ

### భారత రాజ్యాంగం రచన - రాజ్యాంగ పరిషత్

భారత రాజ్యాంగాన్ని రచించడానికి ఏర్పాటుచేసిన ప్రజాప్రతినిధుల సమూహాన్ని రాజ్యాంగ పరిషత్ అంటారు.

### *రాజ్యాంగ పరిషత్ – నిర్మాణం*

క్యాబినెట్ కమిటీ సిఫార్సులను అనుసరించి రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. రాజ్యాంగ పరిషత్‌లో మొత్తం సభ్యుల సంఖ్య 389. ఇందులో 292 మంది బ్రిటిష్ ఇండియా నుంచి ఎన్నికవుతారు. 93 మంది స్వదేశీ సంస్థానాల నుంచి నామినేట్ అవుతారు. నలుగురు చీఫ్ కమిషనర్ ప్రాంతాలైన దిల్లీ, అజ్‌మేర్, మేవార్, కూర్గ్, బ్రిటిష్ బెలూచిస్తాన్ నుంచి ఎంపికవుతారు.


ముస్లింలీగ్ ప్రత్యేక పాకిస్థాన్ డిమాండ్‌తో రాజ్యాంగ పరిషత్ నుంచి వైదొలగడం, దేశ విభజన వల్ల రాజ్యాంగ పరిషత్‌లో సభ్యుల సంఖ్య 299 కి తగ్గింది. ఇందులో బ్రిటిష్ పాలిత ప్రాంతాల నుంచి 229 మంది, స్వదేశీ సంస్థానాల నుంచి 70 మంది సభ్యులు ఎన్నికయ్యారు. 1946 జులై, ఆగస్టు నెలలలో రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికలు జరిగాయి.

### *రాజ్యాంగ పరిషత్ – సమావేశం*

భారత రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశం 1946 డిసెంబరు 9 న దిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో జరిగింది. ఈ సమావేశానికి సీనియర్ సభ్యుడు డా. సచ్చిదానంద సిన్హా తాత్కాలిక అధ్యక్షుడిగా, ఫ్రాంక్ ఆంథోనీ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.



బి.ఆర్. అంబేడ్కర్



బాబూ రాజేంద్రప్రసాద్

★ 1946 డిసెంబరు 11 న రాజ్యాంగ పరిషత్‌కు శాశ్వత అధ్యక్షుడిగా డా॥ బాబూ రాజేంద్రప్రసాద్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా హెచ్‌సీ ముఖర్జీ, వి.టి. కృష్ణమాచారి ఎన్నికయ్యారు. రాజ్యాంగ పరిషత్‌కు ముఖ్య సలహాదారుడిగా బి.ఎన్. రావును నియమించారు.

★ రాజ్యాంగ పరిషత్‌లో వివిధ అంశాలను పరిశీలించడానికి 22 కమిటీలు ఏర్పాటుచేశారు. ఈ కమిటీలలో అత్యంత ముఖ్యమైంది డ్రాఫ్టింగ్ కమిటీ (ముసాయిదా కమిటీ). 1947 ఆగస్టు 29 న డా. బి.ఆర్. అంబేడ్కర్ అధ్యక్షుడిగా, ఆరుగురు సభ్యులతో ముసాయిదా కమిటీ ఏర్పాటైంది.

★ 1948 ఫిబ్రవరి 21 న రాజ్యాంగ ముసాయిదా ప్రచురితమైంది. ముసాయిదాను రాజ్యాంగ పరిషత్ 1949 నవంబరు 26 న ఆమోదించి చట్టంగా మార్చింది. మొత్తంమీద రాజ్యాంగ రూపకల్పన కోసం రాజ్యాంగ పరిషత్‌కు 2 సంవత్సరాల 11 నెలల 18 రోజుల సమయం పట్టింది. రాజ్యాంగ పరిషత్ చివరి సమావేశం 1950 జనవరి 24 న జరిగింది. భారత రాజ్యాంగం 1950 జనవరి 26 నుంచి అమలులోకి వచ్చింది.

### *భారత రాజ్యాంగ రచనకు ముఖ్య ఆధారాలు*

ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాలను రాజ్యాంగ పరిషత్ సభ్యులు అధ్యయనం చేసి వాటిలోని ఉత్తమ లక్షణాలను గ్రహించి, భారత రాజ్యాంగంలో పొందుపరిచారు. అందుకే భారత రాజ్యాంగాన్ని అతుకుల బొంత లేదా కలగూరగంప అని విమర్శకులు అంటారు. అయినప్పటికీ భారత రాజ్యాంగం ప్రపంచంలోని ఉత్తమ రాజ్యాంగాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది.

### ముఖ్యమైన ప్రశ్నలు

**1.** రాజ్యాంగ పరిషత్ ఏర్పాటుకు సిఫార్సు చేసిన కమిటీ ఏది?

1) క్రిప్స్ మిషన్ 2) క్యాబినెట్ మిషన్ 3) అట్లీ కమిషన్ 4) చర్చిల్ కమిషన్

**2.** భారత రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశం ఎప్పుడు జరిగింది?

1) 1946 డిసెంబరు 9 2) 1947 డిసెంబరు 9 3) 1947 ఆగస్టు 15 4) 1950 జనవరి 26

**3.** భారత రాజ్యాంగ పరిషత్ మొదటి సమావేశానికి అధ్యక్షత వహించింది ఎవరు?

1) బి.ఆర్. అంబేడ్కర్ 2) రాజేంద్రప్రసాద్ 3) నెహ్రూ 4) సచ్చిదానంద సిన్హా

**4.** భారత రాజ్యాంగ పరిషత్‌కి శాశ్వత అధ్యక్షుడు ఎవరు?

1) బి.ఆర్. అంబేడ్కర్ 2) బాబూ రాజేంద్రప్రసాద్ 3) నెహ్రూ 4) సచ్చిదానంద సిన్హా

5. రాజ్యాంగాన్ని రాజ్యాంగ పరిషత్ ఎప్పుడు ఆమోదించింది?
1) 1947 జూన్ 26 2) 1947 నవంబరు 9 3) 1949 నవంబరు 26 4) 1950 జనవరి 26

6. రాజ్యాంగం ఎప్పుడు అమలులోకి వచ్చింది?
1) 1947 జనవరి 26 2) 1947 నవంబరు 9 3) 1949 నవంబరు 26 4) 1950 జనవరి 26

7. ఆదేశిక సూత్రాలను ఏ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) ఐర్లాండ్ 2) స్విట్జర్లాండ్ 3) అమెరికా 4) బ్రిటన్

8. ప్రాథమిక హక్కులను ఏ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) ఐర్లాండ్ 2) స్విట్జర్లాండ్ 3) అమెరికా 4) బ్రిటన్

9. రాజ్యాంగ సవరణ విధానాన్ని ఏ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) అమెరికా 2) బ్రిటన్ 3) దక్షిణ ఆఫ్రికా 4) ఐర్లాండ్

10. న్యాయ సమీక్ష అధికారాన్ని ఏ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) అమెరికా 2) బ్రిటన్ 3) ఐర్లాండ్ 4) దక్షిణ ఆఫ్రికా

11. భారత రాజ్యాంగాన్ని రూపొందించడానికి పట్టిన కాలం ఎంత?
1) 2 సం॥ల 11 నెలల 18 రోజులు 2) 2 సం॥ 10 నెలల 18 రోజులు
3) 2 సం॥ల 11 నెలల 16 రోజులు 4) 2 సం॥ 10 నెలల 18 రోజులు

12. భారత రాజ్యాంగ పరిషత్ చిహ్నం (గుర్తు) ఏది?
1) జింక 2) ఐరావతం (ఏనుగు) 3) సింహం 4) పులి

13. భారత రాజ్యాంగాన్ని ఏ ఆర్టికల్ ప్రకారం సవరించవచ్చు?
1) 365 2) 367 3) 368 4) 369

14. రాజ్యాంగ సవరణ విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి గ్రహించారు?
1) అమెరికా 2) దక్షిణాఫ్రికా 3) బ్రిటన్ 4) రష్యా

15. భారతదేశాన్ని 'అర్ధ సమాఖ్య'గా వర్ణించింది ఎవరు?
1) కె.సి.వేర్ 2) ఎ.వి. డైసీ 3) ఐవర్ జెన్నింగ్స్ 4) దత్

16. భారత రాజ్యాంగానికి హృదయం, ఆత్మగా దేన్ని పేర్కొంటారు?
1) ప్రాథమిక హక్కులు 2) ప్రవేశిక లేదా పీఠిక
3) ఆదేశిక సూత్రాలు 4) ప్రాథమిక విధులు

17. 42 వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రవేశిక / పీఠికకు చేర్చిన పదాలు ఏవి?
1) సామ్యవాద, లౌకిక, సమగ్రత 2) సామ్యవాద, గణతంత్ర, సమగ్రత
3) సామ్యవాద, ప్రజాస్వామ్య, లౌకిక 4) లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర

18. కార్యనిర్వాహక శాఖ నుంచి న్యాయశాఖను వేరుచేసిన ఆర్టికల్ ఏది?
1) 40 2) 50 3) 60 4) 70

19. సార్వజనీన వయోజన ఓటు హక్కు కల్పించిన ఆర్టికల్ ఏది?
1) 324 2) 325 3) 326 4) 327

20. ప్రస్తుతం ఎన్ని ప్రాథమిక విధులు ఉన్నాయి?
1) 10 2) 11 3) 12 4) 13

**21.** 1989 లో 61 వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటుహక్కు కనీస వయోపరిమితిని 21 ఏళ్ల నుంచి ఎంతకు తగ్గించారు?

1) 20 2) 19 3) 18 4) 17 *జవాబు: 3*

**22.** ఏ కమిటీ సిఫార్సులతో రాజ్యాంగంలో ప్రాథమిక విధులు చేర్చారు?

1) స్వరణ్ సింగ్ కమిటీ 2) జస్వంత్ సింగ్ కమిటీ

3) సర్కారియా కమిషన్ 4) వి.పి.సింగ్ కమిటీ *జవాబు: 1*

**జవాబులు**

1–2; 2–1; 3–4; 4–2; 5–3; 6–4; 7–1; 8–3; 9–3; 10–1; 11-1; 12-2; 13–3; 14-2; 15-1; 16-2; 17-1; 18-2; 19-3; 20-2; 21-3; 22-1.

**రాజ్యాంగ పరిషత్‌కు ఎన్నికైన వివిధ వర్గాల ప్రముఖులు**

| వర్గం | ప్రముఖులు |
|---|---|
| ముస్లింలు | మౌలానా అబుల్ కలాం ఆజాద్, సయ్యద్ సాదుల్లా |
| మైనారిటీలు | హెచ్.సి. ముఖర్జీ |
| అఖిల భారత షెడ్యూల్డ్ కులాలు | బి.ఆర్. అంబేద్కర్ |
| పారశీలు | హెచ్.పి. మోదీ |
| సిక్కులు | సర్దార్ బలదేవ్‌సింగ్, హుకుం సింగ్ |
| యూరోపియన్లు | ఫ్రాంక్ ఆంథోనీ |
| కార్మిక వర్గాలు | బాబూ జగ్‌జీవన్‌రామ్ |
| అఖిల భారత మహిళా సమాఖ్య | హన్సా మెహతా |
| ఆంధ్రులు | టంగుటూరి ప్రకాశం, నీలం సంజీవరెడ్డి, పట్టాభి సీతారామయ్య, దుర్గాబాయ్ దేశ్‌ముఖ్, ఎన్జీ రంగా మొదలైనవారు. |

| ఆధారం | | గ్రహించిన అంశాలు |
|---|---|---|
| 1. భారత ప్రభుత్వ చట్టం 1935 | : | భారత రాజ్యాంగానికి అత్యంత ముఖ్యమైన ఆధారం భారత ప్రభుత్వ చట్టం 1935. అనేక అంశాలను ఈ చట్టం నుంచి యథాతథంగా స్వీకరించారు. అందుకే భారత రాజ్యాంగాన్ని 1935 చట్టం 'నకలు'గా వర్ణిస్తారు. ఈ చట్టం నుంచి ద్విసభా పద్ధతి, సమాఖ్య వ్యవస్థ, ఫెడరల్ కోర్టు, రాష్ట్రపతి పాలన, గవర్నర్ విచక్షణ అధికారాలు మొదలైనవి స్వీకరించారు. |
| 2. బ్రిటిష్ రాజ్యాంగం | : | సమ న్యాయపాలన, శాసన నిర్మాణ ప్రక్రియ, పార్లమెంటరీ విధానం, స్పీకర్, కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్, అటార్నీ జనరల్ |
| 3. అమెరికా రాజ్యాంగం | : | ప్రాథమిక హక్కులు, న్యాయసమీక్ష, స్వతంత్ర న్యాయశాఖ, ఉపరాష్ట్రపతి పదవి, రాష్ట్రపతిని తొలగించే మహాభియోగ తీర్మానం |
| 4. కెనడా రాజ్యాంగం | : | అవశిష్ట అధికారాలు, గవర్నర్‌ను నియమించే పద్ధతి |
| 5. ఐర్లాండ్ రాజ్యాంగం | : | ఆదేశిక సూత్రాలు |
| 6. రష్యా రాజ్యాంగం | : | ప్రాథమిక విధులు |
| 7. దక్షిణ ఆఫ్రికా | : | రాజ్యాంగ సవరణ విధానం |
| 8. ఆస్ట్రేలియా | : | ఉమ్మడి జాబితా, పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశం |
| 9. జర్మనీ రాజ్యాంగం | : | జాతీయ అత్యవసర పరిస్థితి, ప్రాథమిక హక్కుల రద్దు. |

(5–7:) ఇంకా మరికొన్ని ముఖ్యమైన అంశాలున్నాయి.

—డా॥ ఎం. సుధాకర్ రెడ్డి